చెన్న కేశవ శతకం

13304

చొక్కనాథ శతకము

13304

పీఠిక.

కర్నూలుజిల్లాలోని మార్కాపురంబున వెలయుశ్రీచెన్నకేశవస్వామికి నర్పితంబుగ దీని వ్రాసితిని. ఆంధ్రులచే నీతఁడు చన్నకేశవస్వామి యని సాధారణముగాఁ బిలువఁబడును. తత్కారణంబున నదేనామధేయంబు స్వీకరించితిని. దీనినచ్చొత్తించుటయందు తోడుపడిన మ॥ రా॥ శ్రీ ఓలేటి పార్వతీశ్వరకవిగారికిని — మద్మిత్రుండగు చామర్తి సుబ్బారావుగారికిని — నేనెంతయుఁగృతజ్ఞుఁడను.

ఇట్లు బుధజనవిధేయుఁడు,
బొండాడ సూర్యనారాయణ.

పత్రిక.

కర్నూలుజిల్లాలోని మార్కాపురంబున వెలయు శ్రీచేతనకేశవస్వామికి నర్పితంబుగ దీని వ్రాసితిని. ఆంధ్రులచే నీతఁడు చన్నకేశవస్వామి యని సాధారణముగాఁ బిలువఁబడును. తత్కారణంబున నదేనామధేయంబు స్వీకరించితిని. దీనినచ్చొత్తించుటయందు తోడుపడిన మ॥ రా॥ శ్రీ ఓలేటి పార్వతీశ్వరకవిగారికిని — మద్మిత్రుండగు చామర్తి సుబ్బారావుగారికిని — నేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

ఇట్లు బుధజనవిధేయుఁడు,

బొండాడ సూర్యనారాయణ.

శ్రీరస్తు.

శ్రీకృష్ణపరబ్రహ్మణేనమః.

చన్నకేశవశతకము.

ఉ. శ్రీకరయుష్మదంఘ్రి సరసీరుహయుగ్మము నిల్పి నామదిన్
నీకు సమర్పణంబుగను నేశతకంబొకదాని బ్రీతితో
వాకొననెంచినాఁడ నిరువర్ణన సేయగ నాతఁడన్ స్వా
మీ! కరుణామతిన్ గనుమి, మేలొనరించుము, చన్నకేశవా. 1.

ఉ. వందనమాచరింతునిదె! వాగ్విభువందిత! ముక్తిదాయకా!
సుందరరూప! శ్రీరమణ! సూర్యసుధాకరనేత్ర! దేవకీ
నందన, కౌస్తుభాభరణ! నాగశయాన! ముకుంద! కృష్ణ! గో
విందా! సుపర్ణవాహ! యదువీర! గదాధర! చన్నకేశవా! 2.

ఉ. కోరితి నీపదాంబుజముఁ గోరితి నీయుపకారంబు; నిత్యమున్
గోరితి నీకథామృతముఁ; గోరితి తావకదాససేవ; నేఁ
గోరితి నీదుదర్శనముఁ; గోరితి నీదరిఁ జేరియుంట; నా
కోరికె లేమి చేసెదవు! కుంజరరక్షక! చన్నకేశవా. 3

ఉ. నీవ నభంబువాయువును, నీవ గిరీశుఁడవున్, విధాతృవున్
నీవ వసుంధరాతలము, నీవ దివంబును, నీగువాహియున్
నీవ దమాదులున్, జపము, నీవ చరాచరవర్గమెల్ల, యో
దేవ! నను స్తమీద, విరుతింపఁగశక్యమె! చన్నకేశవా. 4.

ఉ. ఓనరసింహా! యోవరద! యోరఘునాయక! యోజనార్దనా!
యోనలినాక్ష! యోపరమయోగిమనోహర! భక్తవత్సలా!
దీనజనావనా! యిదె నుతించెద నింతపరాకి దేలరా
వే! నను బ్రోవవే! తలపవే! శరణంటినిచన్నకేశవా. 5

చ. ఘనతర మోహబద్ధులయి కష్టమునొందెడి వేళయందు భూ
జనులకు జ్ఞానమార్గములు చక్కఁగఁజూపఁదలంచి నెమ్మితో
మనుజుని మాడ్కిఁబుట్టుటరమాధవ తావకధర్మమౌఁగదా
మనుజులయందు నీకుఁగలమక్కువ యెట్టిదొ? చన్నకేశవా. 6

చ. ఇనకులమందు రాముఁడన నెంతయు నింపెసలారఁబుట్టి సీ
తను బ్రియఁగా గ్రహించిమదిఁదండ్రియె దైవమటంచు నెంచి యా
తనిముదలన్ వహించి పినతమ్ముఁడు భూమిజ వెంటనంటిరా
వనమున కేగి రాక్షసులవంశముఁ జెండవె చన్నకేశవా. 7.

చ. భరతుఁడు లక్ష్మణుండు పెదభ్రాతయెడన్ జినతమ్ములెప్పుడున్
దిరిగెడుభంగి; జానకిసతీమణి భర్తలవంక భామినుల్
దిరిగెడుభంగి; వానరులదేవర రాజులవంక సేవకుల్
దిరిగెడుభంగి, లోకులకుఁ దెల్పిరి ప్రీతిగఁజన్నకేశవా.. 8

ఉ. దాసుఁడు వీనిఁగాచుటయెధర్మమటంచుఁ దలంచిచాలనం
తోసముతోఁడ గుఱ్ఱముల వోలుచుఁ బాండవకౌరవుల్ కయున్
రోసముతోఁడఁ బోరునెడఁబార్థుకుఁ గ్రీడిజయంబునొందఁగాఁ
చేసిన యట్టిసీచరిత చెప్పఁగ సాధ్యమెచన్నకేశవా. 9.

చ. జలచరబద్ధమైయధిక శౌర్యములర్పఁగఁ బెక్కువర్షముల్
చలమునఁ బోరిపోరితుదిసత్త్వము తగ్గుటెఱింగి హా! యిఁకన్
జలచరుగెల్చు టెట్లోయని సందియమందుచుదిక్కులేకనిన్
దలఁచినమాత్ర నేలితివిదంతివరేణ్యునిఁజెన్న కేశవా. ౧౦

చ. జలచరమతాను సంసృతి నిజంబుగ్రహస్థగజేంద్రుఁడౌనను
న్మలజడిపోవ నీస్మరణయందు మనంబును నిల్పఁబెట్టినం
చలనము లేకనీదుపద సారసయుగ్మముదిక్కటంచుని
ర్మలమగు బుద్ధితోఁ గొలుచుమర్త్యునిఁ బ్రోతువుచెన్న కేశవా. ౧౧

చ. ఒరుఁడిదె వేణిఁబట్టుకొనియోడకరచ్చకునీడ్చి తెచ్చెయీ
పరుసుఁడుఁ జీరలొల్వఁగను బ్రాణముఁ గేటికినా కుయ్యినో
హాహరి! కృష్ణకృష్ణ! వినుమన్న మదీయవిలాపమన్న స
త్కరుణను గావవే ద్రుపదకన్యను వేగముచెన్న కేశవా. ౧౨

ఉ. దిక్కిఁకవేఱులేక యతిదీనతతోనిఁక నీవదిక్కటం
చెక్కడనైన వీనులకు నింతవినంబడినంత మాత్రనా
దిక్కునకేగి యార్తజనదీనతఁబాపి ముదంబుఁగొల్పు నీ
యక్కటికంబు వింతయగునయ్యదలంపఁగఁ జెన్న కేశవా. ౧౩

ఉ. ఏలిక యొక్కబంటునకు నేలికమంత్రి మాటొక్కవానికిన్
మేలొనరింపఁ బూనుకొన మేటియగుంగదయేని లెంకయా
పోలిక నీదు సేవకులు పొందెడి భాగ్యము లాతివారలే
లీలను నైనఁ బొందఁగలరే తలపోయఁగఁ జెన్న కేశవా. ౧౪

ఉ. లోకములన్ సృజించువిధి యాశ్రితబిడ్డఁడు నీకు దేవరా
లోకములన్ని నీకడుపులోపల బ్రోదిగ నిల్చు సర్వలో
కైకవిభుండ వీవ మది యందు నినున్ స్మరియింప సాధ్యమా
నీకను కట్టు మాయలను నీవ యెఱుంగుదు చన్నకేశవా. 15.

ఉ. ఏలుదు సర్వలోకముల నేలుకొనన్నిఁకఁ గొల్వుమీ! యరే
బాలకవిష్ణుఁ జేడివిను పొందసుమీ యటంచు సారెకున్
బేలెడి దైత్యవల్లభుని బ్రేవులు కంఠమునందుఁ దాల్పవే
పాలనసేయవే దనుజపాలకబాలకుఁ జన్నకేశవా. 16.

ఉ. శ్రీపతి నీదు దాసునకుఁ జేటు క తాత్తుగఁ జేయుచుండి సం
తాపము నొందఁజేసి మది ధైర్యము వారసి నీవు దక్క నే
పాపమెఱుంగనయ్య యను బాలను ముంచి నీట ముంచినన్
బ్రాపికనీవె నాఁగనెడబాయవు ప్రోవ నిసిజన్నకేశవా. 17.

చ. ఘనుఁడగు నంబరీషునకుఁ గష్టము గల్గఁగఁ జేయనెంచి య
మ్మునివరుఁ డాచరింపఁగల మోసమొఱింగియు నీవు చక్రమున్
బనిచిన మౌని తెల్వి గని ధన్యచరిత్రుని నాసరే ద్రుణిన్
గని శరణంబు వేడి కడగండ్లను, బాయఁడె చన్నకేశవా. 18.

ఉ. ఆదిమచక్రవర్తికిని సంతతి యాపద లయ్యె దైనన
మ్మోదములో నతండు మదిబూనిన సత్యవచో ప్రతిజ్ఞనుఁ
గావని త్రోయలేక యధికంబగు కీర్తిని వేగఁ బొందఁగా
నెదె మఱట్టివారుగలరే యిపుడిద్ధరఁ జన్నకేశవా. 19

చ. పుటముగఁ బెట్టు పైఁడి కనుబొల్పొనలారెడి భాతి నొంత వి
స్ఫుట ముదయించినట్లు ధృతి నిర్మానక శ్రీహరిపాదపద్మముల్
దిటముగ నాత్మ నమ్మి కను నీరతితో వెలుఁగొందు నీమన
ద్భటులకు బొందనంబిడుదుఁ బంకజలోచన చన్న కేశవా. 20.

ఉ. క్రొత్తగఁ బుట్టినట్టి తనకూర్మికుమారుని నాఁటితొట్టిలో
మెత్తని ప్రాఁత చేలములమీఁదను హాయిగఁ బండఁబెట్టి తా
నత్తవదింపు కార్యముల నన్నిఁటిఁ జేయుచుఁ దొట్టి దిక్కునే
చిత్తముఁ బెట్టు రీతి హరి సేవకులుందురు చన్న కేశవా. 21.

చ. హరిభజనంబు కష్టము గృహస్థుఁడొనర్పఁగ నేరఁడంచుఁ గొం
దఱు వచియించుచుందు రది తథ్యము కాదు సుమీ జగంబు శ్రీ
హరిమయమంచు వృత్తి పనులన్నియుఁ జేయువాఁ డాత్మమాత్రమా
హరిపయి నుంచు టే భజన యార్య మహాత్ములు చన్న కేశవా 22

చ. అరయఁగ సర్వభూతములయందు మహాదయతోడ నిత్యమున్
నరుఁడు చరింపఁగా నవిఘనంబగు మోదము నొందు వెంటనే
హరియును సంతసించు హరియంతటివాని ముదంబుఁ గొల్పిన
న్నరునకుఁ గష్టమేమియిఁక నందతనూభవ చన్న కేశవా. 23.

చ. పలికిన పల్కు సత్యముగఁ బల్కుట సజ్జనసమ్మతంబుగా
మెలఁగుట రక్తి భోగములమీఁదను వాంఛ క్రమక్రమంబుగాఁ
దొలఁగుట మత్సరాదులను ద్రోయుట శాంతతఁ గల్గియుండుటే
హరిపదచింతనాంశము దయాంబునిధీ హరి చన్న కేశవా. 24

చ. పరధనముల్ హరించి పరభామలఁగోరక పుణ్యశీలుఁడై,
పరులనుజూచి దూషణము పల్కక వారిహితంబుఁగోరియా
పరులకుఁగల్గుబాధ తనబాధగనెంచి చరించుచుండుటే
హరిపదచింతనాఁబడు దయాంబునిధీహరిచన్నకేశవా. 25

చ. దురితమువంకఁ బోక కడు దోషవుఁజింతలనెల్లమానితాఁ
బరులకుఁ గేలుచాచక, విపద్దశనుండియు, ధర్మవృత్తిచే
దొరికినదానఁదృప్తుఁడయి దుర్జనసంగతి మానియుండుటే
హరిపదచింతనాఁబడుదయాంబునిధీ! హరి! చన్నకేశవా. 26

చ. తరుణులయందుఁ బుత్రధనధాన్యములందనురక్తిఁగల్గినా
గరమునుమానవుండధిక కష్టవియోగజదుఃఖ మగ్నుఁడై
ఒరయుచుఁ దామరాకుపయియంబువిధంబుగ, దేహియుండుటే
హరిపదచింత నాఁబడుదయాంబునిధీహరి చన్నకేశవా. 27.

చ. పరుషములాడకుంట, మితభాషలుపల్కుట, భోజనంబు ని
ద్దురతనుమాత్రముంట, దయతోనతిదీనులఁగాచుచుంట, సో
దరువలెమిత్రుగాంచుట, సదాబుధకోటికి మ్రొక్కుచుండుటే
హరిపదచింతనాఁబడు దయాంబునిధీహరి చన్నకేశవా. 28.

చ. గరువము లేకయుంట, తనకంఠము మీఁదికి వైరివచ్చినన్
దురితము లేకయుంట, నిఁకదుష్టులు కీడొనరింపఁజేయ సు
స్థిరుఁడయి నిల్చియుంట, తనక్షేమము శ్రీహరిభారమంటయో
హరిపదచింతనాఁబడు దయాంబునిధీహరి చన్నకేశవా. 29.

చ. గుణనివహశక్తిగల్గుటయుఁ గోపము మానుట, ప్రేమతోడ సో
దరులను గాంచుచుంట, తలిదండ్రులఁ బద్దయు గారవించుటల్
మురిపెముతో సుతాదులను బోషణముం దగఁ జేయుచుండుటల్
హరిపదచింతనాఁబడు దయాంబునిధీ హరి చెన్నకేశవా. 80.

చ. జరను శరీరశక్తి దిగజారకమున్నె మహోగ్రరోగముల్
పొరయకమున్నె మందతనుబుద్ధి వహింపకమున్నె! నేత్రముల్
పొరలను దాల్చి దృష్టి చెడిపోవకమున్నె నరుండు ప్రౌఢుఁడై
హరిభజనంబు సల్పిన ననంతసుఖుండగుఁ జెన్నకేశవా. 81

చ. హరిపదయుగ్మచింత హృదయస్థలిఁ జాలనపేక్ష సేసియు
ప్పరునకు సేయు సేవ పరిపాకము నొందకమున్న సచ్చినన్
సరిమరుమేననైననది సత్యమొలర్పఁగ సిద్ధినొందెడిన్
హరిపదచింత లేనినరుఁ డన్నిఁట శూన్యుఁడు చెన్నకేశవా. 82

చ. జననము నొందిమానవుఁడు సంసృతి మున్గుచు దుఃఖమెప్పుడున్
గనుటయుఁ గాని యించుకయుఁ గాంచఁడు సౌఖ్యము తథ్యమేగదా
తనకు సుఖంబు గల్గెనని తాను భ్రమించుట కాక మీఁద నా
వనటఁ దలంపలేఁడకట! వారిజలోచన చెన్నకేశవా. 83.

చ. జననములెన్ని యేనియు నిజంబుగ నెత్తినగాక ధాత్రిపైఁ
గనఁడు మనుష్యజన్మ మది గాంచినరుండెవఁడేని నీదు సే
వను మదిఁ గోరి వర్తిలునో వాఁడు తరించు భవాబ్ధి వేగస
జ్జననుత పాత్ర! చక్రధర! సాగరమందిర! చెన్నకేశవా. 84.

ఉ. ఒంటరిగాఁ జరింపుచు మహాహాన్నతభోగములుజ్జగించినీ
బంటుతనంబుఁ గోరిమదిఁ బాయనిభక్తిని గొల్చువారలన్
గంటికిఱెప్పకైవడిని గాతువటంచును నార్యులాడఁగా
వింటినిఁగాంక్షపుట్టె, నిను వేఁడుచునుంటిని చన్నకేశవా. 35.

ఉ. ఆలినిబిడ్డలన్ గృహమునన్నలఁదమ్ములనాదియైనచు
ట్టాలను వంటియుండకదృఢంబుగ నీపదభక్తినానిభూ
తాళిహితంబుఁ గోరియుఁ కనాసలనన్నిఁటిఁ ద్రెంచినైచియే
మూలనొపారనైచును ముముక్షువు నీకృపఁజన్నకేశవా. 36.

చ. ఇతరులవంకఁ బోకతనకెప్పటికేదిఘటిల్లినన్ సదా
గతిహరియంచు నమ్మికను గల్గిచరించుచుఁజాలసాధుఁడౌ
నతనికి నాపదల్ గలుగునట్లొనరించెడి పాపకర్ములన్
సతతముశిక్షసేసెదవు చక్రపుధారలఁ జన్నకేశవా. 37.

ఉ. హరియిదియేమిచిత్రము మహాత్మక తావకభక్తిహీనులౌ
నరులుధనాఢ్యులైననుదృణంబుగఁ జూతువుభక్తియుక్తులౌ
నరులుదరిద్రులైనను ఘనంబుగఁ జూతువుదైవభక్తియే
నరులఁ దరింపఁజేయును ధనంబున సేమగుఁజన్నకేశవా. 38

చ. సుచిరవస్త్రనామతిరుచూర్ణములన్ ముఖమందుదిద్ది "శ్రీ
హరిహరి" యంచు వేకువను హస్తమునన్ జపమాలద్రిప్పియా
హరిపయి దృష్టినూని హృదయంబునఁ గుట్రలఁబన్నుచుండుకా
పురుషునినైనఁ దుట్టతుదఁ బ్రోచెదవందురు చన్నకేశవా. 39

చ. ధనమున సర్వకార్యములు తథ్యముగా సమకూడుచుండునై
నను హరిభక్తి దుడ్డువలనన్ సమకూడదు, చిత్తశుద్ధిగ
ల్గిననమకూడు; నింతగన లేక ధనాఢ్యుఁడు పూర్ణభక్తి లే
మిని నొనరించు తీర్థముల మేలొనఁగూడదు చన్నకేశవా. 40

చ. తనువునువీడి జీవుఁడు యథావిధి నేగెడికాలమందు నీ
ధనమును వెంటఁదెచ్చెడివిధం బొకఁడైనను గానరాదిఁక దా
ధనికుఁడనంచుఁ గర్వమును దాల్పక సర్వసమత్వభావమున్
మనమునఁ బూన నీకృపయె మార్గమగున్ జుమి చన్నకేశవా. 41

చ. ధనమునఁగన్ను గానక వృథాకలహంబులతోడఁ గాలమా
యనుశ్రున వెళ్లఁబుచ్చి సుఖమన్నది లేశము లేక దైవమా
యని విలపించుకంటె నయంబును దెల్వినిఁగాంచి మైత్రితో
జనులు చరింప నీదయయె సాధనమౌఁగద చన్నకేశవా 42

చ. కలహము లేల! మానవులు కాకులు గూబలుగారు జ్ఞానముల్
గలిగినయట్టివారు మఱికాకుల గూబలభంగి నిత్యమున్
జలమువహించియున్న నది సజ్జనసమ్మతమౌనె నింద్యమౌఁ
గలహము మానియుండిన సుఖంబొనఁగూర్చు చన్నకేశవా. 43..

చ. కలదువిరోధమన్నపయిఁ గావున వ్యాజ్యములోన నాతనిన్
గెలుచుట యెట్టులోయనుచుఁ గ్రిందులుమీదులుచూచి నెత్తినిన్
బలుమసు గోకికొంచుఁ బెదభ్రాతకుఁ గీడు సదాతలంచు న
ప్పలుకకు సౌఖ్యమేది బహుభాగ్యములుండినఁ జన్నకేశవా. 44.

చ. తలఁపులవల్లనే గలుగుఁ దథ్యముగా నరకంబు స్వర్గముల్
దలఁపులు చెడ్డవై కడు వెతల్ గలిగింపగఁ నారకంబెయగాఁ
దలఁపులుమంచివై కడు ముదంబొనఁగూర్చిన నద్ది స్వర్గమౌఁ
దలఁపులు నారకంబు దివితల్పులు నిక్కము చన్న కేశవా. 45.

చ. మనులుమహీధ్రగహ్వరము మోదముతోడను జొచ్చి దానిలో
మనము చలింపకుండ నొకమంచితలంపు తలంచినంత చ
య్యన గిరిదాఁటి యద్ది జగమంతయుఁ గ్రమ్మనుగాదె వీఁకతో
జనులకు మోక్షమార్గమయి సౌఖ్యకరంబయి చన్న కేశవా. 46

చ. తనయుకుచేష్టితంబులకుఁ దండ్రికిఁ గోపము వచ్చినట్లుగాఁ
గనఁబడియుండినన్ నిజముగా మదిలోపలి ప్రేమ పోవునే
తనయుఁడు తప్పుసేయు నెడ దండన సేయక యూరకున్నచో
ననిశము మూఢచిత్తుఁడయి యల్లరిసేయును జన్న కేశవా 47

తనయుల నుక్తకాలమున దండనసేయక యుండినన్ గదా
జనకున కెంతఖేదము నిజంబుగఁ దెచ్చిరి ధార్తరాష్ట్రులా
తనయులు శత్రువుల్ పితకుఁ; దండ్రియువై రినుమీనుతాళికిన్;
దనయులదిద్దుబాటు తలిదండ్రులభారము చన్న కేశవా 48

చ. కనఁబడుపాత్రలన్ మఱలఁగానక క్రొత్తవి నాటకస్థలిన్
గనినవిధంబునన్ నరులొకానొకరీతిగఁ బుట్టిచచ్చుటల్
కని ధనదారపుత్రికులు కల్లలటంచుఁ దలంచి వారికై
మనమున నాససేయకనునమ్ము నిజదానులు చన్న కేశవా 49.

చ. కలియుచుఁ బాయుచుండుఁగద కట్టెలునిమ్నగయందు నావిధిన్
గలియుచుఁ బాయుచుండుదురు జ్ఞాతులమందుదయించి మానవుల్
పలుమఱు దీనినిన్ మదినిభావనచేసి వియోగమబ్బినన్
జలనము నొందరింతుకయు సారవిచారులు చన్నకేశవా. 50

చ. ఇనుమునఁ జేయలేదు తనువెమ్ములమాంసపుపంజరంబగున్.
గనుఁగొన నీటనో, భువినొ, కాననొ, యింటనొ, యగ్నియందునో
జనుఁడికఁ జచ్చు వాస్తవము సందియమున్నదె రిక్తగర్వ మీ
మనసు వహింపకుండఁ గనుమా కృపమీఱఁ[illegible]న్న కేశవా. 51.

చ. వలఁతులుగారె మర్త్యులలవాటున నాట్యములాడుటన్ జూ
పులకు మనోహరంబులగు బొమ్మలఁ జాయుటయందు వంతెనల్
వలనుగఁ గట్టుటందు నలవాటున నట్టులె విష్ణుభక్తియున్
గలుగును శ్రద్ధగల్గినను గంజదళేక్షణ చన్నకేశవా. 52.

చ. జనులకురోగముల్ గలుగఁ జయ్యనఁ నౌషధముల్ గ్రహించుచు
న్ననవరతంబుఁ బుట్టువనునట్టి మహారుజ యాక్రమింపఁ ద
జ్జనులు పరేశుభక్తియను సారపుమందును సంగ్రహించినన్
గనరుగదా భవంబునికఁ గౌస్తుభభూషణ చన్నకేశవా. 53.

ఉ. ఈమహిలో జనౌఘమున కీయుగమందున మేలుసేయఁగా
స్వామి వికుంఠమున్ సపరివారుఁడవౌచును డిగ్గి యిందిరా
రామయునీవుఁ గాంచినగరంబును మార్కపురంబునాదియౌ
భూముల సంచరించెదరు భూరికృపామతిఁ జన్నకేశవా. 54

చ. కలియుగమందు భూజనులు కష్టములేకయె ముక్తినొందగాఁ
గలుఁగుమ రెట్లనంగ నినుఁగాంక్షదలిర్పఁగఁగొల్చినంతనే
తలఁపునదీనినిల్పివిబుధప్రకరంబు నినున్ భజింపఁగా
గలినిజనింపఁగోరెదరు గాదెధరాస్థలిఁ జన్నకేశవా. 55.

చ. సిరినురమందుఁదాల్చియతసీకుసుమాభశరీరదీధితుల్
కరమువెలుంగఁగఁగౌస్తుభము, కాంతులుఁపర్వ, ధరించి మేనబం
గరువసనంబు మెండుగఁబ్రకాశమెలర్పఁగ నిండువేడ్కతో
సురమునివంద్య! భక్తులను జూతువు నిత్యము జన్నకేశవా. 56.

చ. అరులగురాక్షసాధముల నాజినిద్రుంపఁగనెంచి కిన్కతో
గరుడునిమూపునెక్కి తనుకాంతులుదిక్కులుపర్వఁ జక్రమున్
గరమునఁదాల్చిరాక్షసులకంఠములన్ దునుమాడి ప్రీతితో
సురలనుబ్రోచునీయశము చోద్యముగుంగద చన్నకేశవా. 57.

చ. కలవు సనాతనంబుగను గార్యము లంబుజనాభ! నీకురెం
డిలపయిశిష్టులన్ గృపనునేలుట,దుష్టుల శిక్షసేయుటల్
జలధరవర్ణ! పాండవుల సాకియుఁ గిన్కను ధార్తరాష్ట్రులన్
బొలియఁగఁ జేయువే పరమపూరుష! శ్రీహరి! చన్నకేశవా. 58.

చ. హరి నినుఁ గొల్చువారలకు నాత్మసుఖంబుగనుండుఁగష్టముల్
గిరిపయివీచుగాలివలెఁ గీడొనరింపవు దుష్టులాతుని
ష్ఠురవచనంబు లెన్నరు విశుద్ధమనస్కులుగాన వారినిన్
గరములుమోడ్చి కొల్చెదను గంజదళేక్షణ! చన్నకేశవా. 59

చ. కరియన నెంత నీదు పదకంజములే గతియంచు వేఁడినన్
సురలకునైన దుర్లభము శోభనమై తగునట్టిమోక్షముం
గరమరుదార నిచ్చితివిగాదె యుదార మహాదరంబుతో
నరమరలేక ప్రోవుశరణార్థిని నన్నిఁకఁ జన్నకేశవా. 60.

చ. జనకుఁడుగాదె చేరగడ సత్యముగా సుతుఁడైనవానికిన్
దనయుఁడనయ్య! నేరములు తండ్రి! శమింపఁగదయ్య! పేర్మితో
మనుపఁగదయ్య! కష్టముల మాటికిఁ బెట్టకుమయ్య! సంతతం
బునుగృపతోనభీష్టమును బొందఁగఁ జేయుము చన్నకేశవా. 61.

చ. మడువుననున్న భేకమది మానసమందు నొకింతమాత్రముం
జడధివిశాలతన్ గననిచందము. సంసరణాబ్ధినున్నఁడా
జడమతియైనవానిదినచర్య; యొకించుక జ్ఞానబుద్ధినిన్
బడయఁగ సర్వమీవయని భావన సేయురు జన్నకేశవా. 62.

చ. నరులసుఖంబులన్ మనమునన్ దలపోయుచు వారినందఱున్
గరమనురక్తి మీఱ నిలఁగాచుచునుండు ధరాధిపుండు శ్రీ
హరిసముఁడౌను నిక్కముగ నాతని కెప్పుడు మేలుఁగోరుచున్
బరగినభూప్రజాళి కడుభద్రము నొందును చన్నకేశవా. 63.

చ. భువిఁగలజంతువుల్ పరమపూరుషరూపములంచు ధీనిధుల్
ప్రవిమలబుద్ధిఁగాంచియుఁ గృపన్ గజఘోటక శారికాదులన్
ధ్రువముగనంటి పెంచుగతిఁ ద్రోయఁగరాదు నిషాదులన్ రమా
ధవనరపశ్వార్తులౌటఁ గని తక్కువలెంచుచుఁ జన్నకేశవా. 64.

చ. వరసినిఁబొల్చుపేరములు సర్వజనాళికిఁ బానయోగ్యమై
మఱియవి బిందెలందిడినమాత్రన నంటగుచుండు శైవడిన్
వరులవిభేదమూలమున నాలుగువర్ణములయ్యె నాత్మవై
హరినుత! యెల్లవారిహృదయంబుల నుందువు చన్నకేశవా. 65.

చ. పొనకగవర్ణనామములు భూజనకల్పనయొక్క స్వర్ణమే
యనయముఁ గానుపించు వివిధాభరణంబుల రూపమంది వా
నిఁ బలుపేళ్లఁ బిల్చెదరు నీవునొకండవె పెక్కుమూర్తులన్
ఘనముగఁదాల్ప వర్ణములు గల్గె నిజంబుగఁ జన్నకేశవా. 66.

ఉ. మానవసేవజేయుటయె మాధవసేవయు నిక్కవంబుగా
మానవసేవకై యిలను మాధవుఁడెత్తె మనుష్యజన్మమున్
గాన కృపాంతరంగులయి కావలెఁ జూమి సోదరత్వముల్
బూనుచు హీనవంశజులఁ బూరుషసింహులు చన్నకేశవా. 67

చ. తలఁపఁగబంధుకోటిపయిఁ దప్పులనెన్నుచు వారితోడనే
కలియక పారునట్టి యతికష్టుఁడు మానవసేవఁజేయఁగా
గలఁడెసమీపపర్వతము గానని వాఁ డతిదూరశైలముల్
గలఁడె కనుంగొనంగ మురఖండన! యచ్యుత! చన్నకేశవా. 68.

చ. తనకెకదా సుఖంబుల విధాతసృజించెను లాతివారలే
యనువుననున్న నేమనుచునాత్మఁ దలంచుచు సాధువర్గముం
గని బెదరించి కష్టములు కల్పనసేయుచు వారిదైన సొ
మ్మును హరియించు దుర్జనుఁడు మోసముపోవును చన్నకేశవా. 69

ఉ. అనుపమతేజ! జంతుహృదయంబుల నీవు వసించుచుంటచే
తనెగద యంతరాత్మవు యథార్థముగా నెవరైననూరకే
తనువులు దాల్చు ప్రాణులను దద్దయు సంకటపెట్ట వారిన్
గినుకను శిక్ష సేతువు నృకేసరి! శ్రీహరి చన్నకేశవా 70

ఉ. చేసెడికృత్యముల్ దలఁపఁ జెడ్డవిదైనను దంతరాత్మవై
దోసము సేయరాదనుచుఁ దోఁపఁగఁ జేసెద వట్లిజెం గిరున్
జేసిన నేరముల్ తగినశిక్షలనొందుట యుష్మదాజ్ఞయే
మోసముగాదె నీముదలఁ బూనకయుండినఁ జన్నకేశవా. 71.

చ. ధనికుఁడు కోపగించినను ధర్మపథంబును దప్పకుండని
ర్ధనుఁడు చరింపఁగావలెముదంబున దైవమెదిక్కటంచున
ద్ధనికుఁడు రోషమెత్తి వితతంబుగ బీదకు నగ్గొనర్చినన్
గినుకను వానిమాదమడగింతువు చెచ్చెరఁ జన్నకేశవా. 72.

చ. ధనికుఁడు బీదవారలకు దానమొకించుక నైనఁ జేసినా
దని మనుపంగనెంచవలెఁ బ్రీతి దలిర్పఁగ నిల్వనీడయున్
దినఁగ మొకింత యన్నమును దేహములన్ ధరియింప వస్త్రముల్
కనిక [illegible] సయుఁగనుగాంచు భవత్కృపఁ జన్నకేశవా. 73.

చ. ఒకపురికేగఁగాఁ బథములుండును పెక్కులు బాటసారులో
క్కొకపథమందుఁ బోయితమయూరినిఁ జేరుదురట్టులే నుమీ
యొకఁడవునైన నిన్నుఁ గనమున్నవి పెక్కుమతంబులందు వే
ఱొక నెటుదోఁచునోయటు తలంతురు నిన్ గని చన్నకేశవా. 74

చ. కలహములూనియుండఁజనుఁ గల్గిన దైవము చూడనొక్కఁడన్
తలఁపున మైత్రితో జనులు ధర్మపథంబును ద్రొక్కుచుండిరన్
గలుగును సౌఖ్యసంపదలు గౌరవమున్ యశమున్ శుభంబు భూ
స్థలియును మేలుఁగాంచి బహుధన్యత నొందును జన్నకేశవా. 75.

చ. చిఱునగవాఁగు మోము దయచిల్కెడియంబుజనేత్రయుగ్మమున్
సురుచిరనీలదేహమును సొంపలరారెడిబాహుశాఖలున్
సిరికిరవైనవక్షమును శ్రీయుతకుండలకర్ణముల్, మదే
భరిపుసుమధ్యమున్, దనర, భక్తులఁ బ్రోతువు చన్నకేశవా. 76

చ. హరిభవదీయలీలలు మహాద్భుతమౌఁగద చూడఁజూడఁగా
నురగము పానుపయ్యెను, బయోధిని కేతనమాయె నీవసుం
ధర సతియాయెఁ బక్షి యురథంబుగనాయె, ననుంగుదాసుఁడా
శరియట, వింత, యొక్కగతిఁగాంతువు విశ్వము చన్నకేశవా. 77.

ఉ. పుట్టువులెన్ని యెత్తితిని పూర్వమునందు, నిఁకెన్ని పుట్టువుల్
పుట్టఁగనున్నవో హరి పుట్టువటన్న నె, భీతినామదిన్
బిట్టుగఁ బుట్టుచున్నయది భీతినడంచెడిదిట్టవంచు నేఁ
బట్టితినీపదంబులను, బాండవరక్షక చన్నకేశవా. 78.

చ. అరయఁగఁ బిల్లి యగ్నిశిఖయందున వాలముఁ గాల్చికొన్నదాఁ
నగుగున నెన్నఁడైన? మఱి యగ్నిదిశన్ భువి నల్లె పుట్టువుల్
పొరయుచునుంట యాత్మఁ దలపోయుచు నీపదచింతనంటు స
త్పురుషులొనర్చి పుట్టుకిక ద్రొక్కెద వారికిఁ జన్నకేశవా 79.

చ. ధన మిసుమంత లేక కడు దైన్యము నొందుచు భార్యపంపునన్
నినుఁ గనవచ్చు భక్తు ధరణీసురవర్యుని మిత్రు నక్కుచే
లుని నిఱుపేదవానిఁ గని యూఢిగ నాతఁడు భక్తితోడఁ దె
చ్చినయడుకుల్ భుజించి కడు శ్రీల నొసంగవె చన్నకేశవా 80.

ఉ. నీరము నైనఁ దెచ్చి యతినిర్మలభక్తిని దీనుఁ డిచ్చినన్
బ్రేమితోడఁ బొందెదవు పెద్ద నటంచును గర్వ మూని తా
భూరిసువర్ణ మిచ్చినను బొందవు భక్తివిహీన మాటచే
నీరజనాభ! నీగరిమ నేర నుతింపఁగఁ జన్నకేశవా 81.

ఉ. భక్తి ప్రధాన మన్నిటికి భక్తుఁడు నీకు హితుండుచుట్టమున్
భక్తులవెంటనంటి మెఱఁబాయక యుందువు శాశ్వతంబుగన్
భక్తికి నీవు చిక్కుగతిఁ బాపవిమోచన చిక్కవేమిటన్
భక్తులపాలిదేవ! నినుఁ బ్రస్తుతిచేసెదఁ జన్నకేశవా 82.

ఉ. భానుమృగాంకతారలు నభంబున; భూమిని బర్వతంబులున్
గాననముల్ మృగావళులుఁ గాంచనమున్ దరుగుల్మముల్ లతల్
మానితసస్యముల్ నదులు మానవులున్ ఖగముల్ దళింబులం
భోనిధి మీలు, నీమహిమమున్ బ్రకటించును జన్నకేశవా 83

ఉ ఈవు కృపామతిన్ జనుల కిచ్చిన తెల్వియకాదె వార్థిపై
నావల నేగఁ జేయును, జనంబుల నాకసమందుఁ ద్రిప్పు,ల
క్ష్మీవర! దూరదేశములు శీఘ్రము జేరఁగఁ జేయువార్తలన్
భూవలయంబు వేగముగఁ బొందఁగఁ జేయును, జన్నకేశవా 84.

ఉ. నీకృపవల్లఁ జెల్వి ధరణీస్థలవాసులుగాంచి వజ్రముల్
జేకొని దాని బొగ్గనుచుఁ జెప్పిరి చిత్రము వస్తుతత్త్వముల్
ప్రాకటశోధనంబునకుఁ బాల్పడఁజేసిన నద్ది నిక్కమా
లోకచరాచరప్రజసురూపము భేదము, చన్నకేశవా 85.

చ. అలసట నొందియుండుతఱి నద్ది తొలంగఁగఁ బూలతోఁటలో
మెలఁగుచునుండువేళ నుపమింపఁగఁ దీఱనికమ్మతావితోఁ
బలువిధవర్ణముల్ కనులపండువు సేయుచుఁ బుష్పబృందముల్
జలధరవర్ణ! నీమహిమఁ జక్కఁగఁ దెల్పును చన్నకేశవా 86.

ఉ. చల్లనిగాలి వీచుతఱి చందురుఁ డాకసమందుఁ బొల్చి తా
నెల్లశరీరధారులకు హెచ్చుగ మోదముగ్గఁ జంద్రికల్
చల్లెడివేళ నొక్కనదిచక్కికి నేగి హరీ! యటంచు నీ
నల్లనిదివ్యరూపము మనంబునఁ గొల్చెదఁ జన్నకేశవా 87

ఉ. నీరదసంహతుల్ నభము నిండి ధరాస్థలియందు వర్షపుర్
ధారలఁ గ్రమ్మ నిర్ఝరులు దైన్యము వీడుచు నీటిసంపదన్
బోరునఁ బాఱునట్టితఱిఁ బూజ్యత కెక్కిననీచరిత్రపుం
దీరుల నెల్ల నాత్మను నుతించెద నెమ్మిఁ జన్నకేశవా 88.

చ. దినకరుఁ డస్తమింప నుదధిన్ గననేగి సమీరపోతముల్
తనువు నొకింత సోఁకుచు ముదంబొనఁగూర్పఁ దరంగసంచయం
బునఁ దనరారు ఫేనమును మోదమునన్ గనుఁగొంచు మానసం
బున భవదీయసృష్టిఁ దలపోసి నుతించెదఁ జన్నకేశవా 89

చ. ఇనుఁ డుదయింపఁ బక్షికులమెల్లను మేల్కొని వాసితాంబులన్
దనరుచు మేఁతగోరి త్వరితంబుగ నట్టిటు పాఱుఁ గన్మతా
వినిగొని మందమారుతము వీనఁ దటాకము చెంత కేగి న
మ్మనమున నిన్ భజించెదను మాధవ! శ్రీధర! చన్నకేశవా. 90.

ఉ. చల్లనినీడలోన వటసాలముక్రిందను గూరుచుండి, మే
నెల్లను బుల్కలెత్త నిల నింపుగ మొల్చిన లేఁతపచ్చికల్,
మెల్లన మేయుచుం దిరుగు మేఁకలఁ గాంచుచుఁ జాలభక్తిరం
జిల్లఁగ నీచరిత్ర నుతిసేసెద నామదిఁ జన్నకేశవా. 91.

చ. అడవిని నున్నపక్షితతి నాదట మేపుదయాళుఁ డెవ్వఁడో
పుడమిని వృక్షజాలముల మొల్కలఁ బెంచుమహాత్ముఁ డెవ్వఁడో
జడనిధినున్న మీనముల సత్కృపఁ బ్రోచుకృపాళుఁ డెవ్వఁడో
తోడరి భజింతు నట్టినినుఁ దోయరుహేక్షణ! చన్నకేశవా. 92.

చ. జలధినిఁ బుట్టువీచికలచందమునన్నుఁ గర్మజాలముల్
కలఁతలు పెట్టుచున్నయవి, కర్మములం దొలఁగించి నీశుభ
క్తులసహవాస మిచ్చి దయతోడను గాచి సుఖింపఁ జేయఁగాఁ
బలుమఱు నీకు మ్రొక్కెదను భానుశశీక్షణ! చన్నకేశవా. 93.

చ. తొలఁగఁగఁ జేయుమీ యఘము, ద్రోయుము నావెతలెల్లమూలకున్
గలుగఁగఁ జేయు నీభజన, గావుము భూరిదయార్ద్రచిత్తతన్
నిలువఁగఁ జేయు నీదుపదనీరజమందు మదీయదృష్టి నా
తలఁపులయందు మందుము, ముదంబుగ నిత్యము చన్నకేశవా. 94.

చ. పలువలు నిర్ణిమిత్తముగ బాధలు సాత్త్వికులైనయట్టివా
రల కొనరింపఁగా నవికరంబును, మేలొనఁగూర్చు వారికిన్
గలుగఁగఁజేయు విశ్రమముఁ గష్టములందెడివారలెల్ల నా
తులువలెసుమ్ము, దుర్గతికిఁ ద్రోతువు వారినిఁ జన్నకేశవా. 95

ఉ. నిద్దురఁబోవునట్టితఱి నిద్దురమేల్కొనునట్టివేళనే
వద్దునుమీ భవం బనుచు వాసవవందిత! నీకు మ్రొక్కెదన్
దద్దయుఁ గూర్మిఁ బ్రోచియు ముదం బొనఁగూర్చియుఁ దప్పితంబులన్
దిద్ది సుఖంబుఁ గొల్పవలదే, తడవేటికిఁ జన్నకేశవా. 96.

ఉ పచ్చనిపుట్టముంగలుగు భవ్యుఁడ! నేనిఁక నీధగ్రితియుం
దెచ్చట నుండినన్ మఱియు నేమి యొనర్చుచునున్న భక్తి నీ
సచ్చరితంబులం దలఁచుశక్తి నొసంగుచు నేగి నామదిం
జొచ్చి కలంపనీక దయఁజూడుము వేఁడెదఁ జన్నకేశవా. 97

చ. కమఠము వార్ధిఁ బాసి యతికష్టప్రయత్నము చేసి యబ్ధిపా
రముఁ గని వేగఁ జొచ్చుగతి ప్రాణులకెల్లను నిక్కమైననీ
సముఖము నందఁగోరి యనిశంబును యత్నము చేసిచేసియం
తమునను నిన్నుఁ జూడఁగల ధన్యుఁడె మాన్యుఁడు చన్నకేశవా. 98.

చ. నలువహరుండు షణ్ముఖుఁడు నాగకులేశ్వరుఁడున్ నుతింపఁగా
వలఁతులుగాగు నీయాశము వర్ణనసేయఁగ నావశంబెనా
పలుకులఁగోసిఁగోటు, నొకపాటిగ నెంచకు, కర్తవీవె యీ
పలుకులకెల్ల మద్హృదయపద్మనికేతన! చన్నకేశవా. 99.

చ. కరివరదా! వికుంఠమునఁ గాంచనసౌధమునందు శేషుపైఁ
చిరముగఁ బండి మూర్ధమున దివ్యకిరీటముఁ గుండలంబులుఁ
గరములశంఖముం దరము శార్ఙ్గకముఁ గదయొప్పభార్గవీ
సరసవచోవిలాసముల సమ్మదమందెదు చన్నకేశవా. 100

ఉ. నీకుఁ బ్రియంబగున్ దులసినీసిగలో ధరియింప భక్తిగో
నీకిదె యిచ్చెదన్ దళముసీరజలోచన దానిఁ గొమ్మయా
శ్రీకమలాపతీ! నృహరి! శ్రీహరి రామ! ముకుంద! యాదవా
నీకపతీ! జనార్దన! యనేకవరప్రద! చన్నకేశవా. 101.

ఉ. ప్రోవవు నీదుదాసులను బ్రోవఁగ నక్కఱవు లెప్డుకోపముల్
చూపరు నిన్నుతించునెడ సూరిజనావనదక్ష నేను భాం
డాదకులోద్భవుండను దృఢంబుగ నెమ్మది నమ్మియుంటి నే
జాడను బ్రోచెదో తుదిని నక్కృపమీఱఁగఁ జన్నకేశవా. 102.

ఉ. పాయని పేర్మి మజ్జనకుఁ బ్రార్థనచేసెద రామసామినిన్
ధీయుతులౌబుధాళికి విధేయుఁడదాసుఁడనీకుసూర్యనా
రాయణనామధేయుఁడన వ్రాసితి నీశతకంబుఁ జెందుమీ
శ్రీయుత! నూలుప్రోగు శశి చెందెదుకైవడిఁ జన్నకేశవా. 103

శ్రీచన్నకేశవశతకము పరిపూర్ణము.

తప్పొప్పులపట్టిక.

ప	పా	తప్పు	ఒప్పు
79	3	చింతనంటు	చింతనంబు
88	2	నిర్జరులు	నిర్ఝరులు
98	1	పౌరము	ఘోరము
100	3	కార్ముక	గార్ముక
102	3	నెమ్మది	నిస్మది